ప్రకాశం జిల్లా తేది:06.03.2024

కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు

బందోబస్తు ను సమర్ధవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎస్పీ గారు

శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండవ టన్నెల్ నిర్మాణం పూర్తయిన సందర్భంగా దానిని జాతికి అంకితం చేయుటకు ఈ నెల 06న రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ ఏరియా వద్ద గుంటూరు రేంజ్ IGP శ్రీ పాలరాజు,IPS.,గారు మరియు జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి గారు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తదుపరి పైలాన్ ఆవిష్కరణ, ఫోటో గ్యాలరీ, టన్నెల్ సొరంగం మరియు ప్రజలతో మాట్లాడటం అనంతరం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు గారు పాల్గొని తిరిగి బయలుదేరారు. ముందుగా హెలిప్యాడ్, వి. ఐ.పి రూట్ బందోబస్త్, పైలాన్ ప్రదేశం, ఫోటో గ్యాలరీ, టన్నెల్ సొరంగం, సమావేశం ప్రదేశాన్ని, పార్కింగ్ ప్రదేశాలను గుంటూరు రేంజ్ ఐజి గారు మరియు జిల్లా ఎస్పీ గారు భద్రతా ఏర్పాటులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని ప్రజలకు మరియు ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్త్ విజయవంతంగా నిర్వహించడమైనదని ఎస్పీ గారు పేర్కొన్నారు. పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతమైందని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ధన్యవాదాలు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.




















meil

